


పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -113 శనివారం 12 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# కర్ణాటక తరహాలో పవర్ షేరింగ్ లేదు

## రోహిత్ వేముల మరణానికి కారణమైన రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఎలా ఇస్తారు?: మల్లు భట్టివిక్రమార్క

- బీఆర్ఎస్ నాయకుల మాటలు మితిమీరుతున్నాయని విమర్శ
- కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని మండిపాటు
- రోహిత్ వేముల ఆత్మహత్య పై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్న భట్టి
- త్వరలోనే రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడి
- రోహిత్ కుటుంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని విమర్శ



**హైదరాబాద్,జులై11(జర్నలిస్ట్ వార్త):** కర్ణాటక తరహాలో తెలంగాణలో పవర్ షేరింగ్ లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వంలో అందరం టీమ్ వర్క్‌తో పని చేస్తున్నామని ఆయన అన్నారు. ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ పనితీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు .బీఆర్ఎస్ నాయకుల మాటలు మితిమీరుతున్నాయని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, ప్రజల్లోకి వెళ్లడం లేదని విమర్శించారు. రూ. 2 లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది తమ ప్రభుత్వం నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. రేషన్ కార్డు ఆధారంగానే రుణమాఫీ చేసినట్లు చెప్పారు. సన్న బియ్యం విజయవంతమైందని, గతంలో వలె పక్కదారి పట్టడం లేదని ఆయన అన్నారు. ఉచిత బస్సులకు మహిళల నుంచి మంచి స్పందన వస్తోందని ఆయన పేర్కొన్నారుమిగతాది 2లో...



# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్

**హైదరాబాద్,జులై11(జర్నలిస్ట్ వార్త):** విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందనిమిగతాది 2లో...

# కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం

- కమిషన్‌ను సర్కారు తప్పుదోవ పట్టిస్తున్నది

:హరీశ్‌రావు విమర్శ

2లో





# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

మోహన్ భగవత్ వ్యాఖ్యలు

మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్

2లో

# ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు




# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తుంగతుర్తిలో ప్రారంభించనున్న

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య




# అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## తాజ్ కృష్ణ హెూటల్‌లో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్‌తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి

భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్రమంగా పెరుగుతున్నాయన్న ముఖ్యమంత్రి



**హైదరాబాద్,జులై11(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాజ్ కృష్ణ హెూటల్‌లో 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత దృఢంగా మారాయని అన్నారు. ఈ వేడుకలో భారత్-అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు అమెరికా షాక్!

నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజును

పెంచిన ట్రంప్ ప్రభుత్వం

రూ. 16 వేల నుండి రూ. 40 వేలకు పెరిగిన టూరిస్ట్ వీసా ఫీజు

యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లు



# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

**(మొదటి పేజీ తరువాయి)** ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ దివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష..





రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం‘ అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక తరహాలో పవర్ షేరింగ్ లేదు

**(మొదటి పేజీ తరువాయి)**

ఫ్యూచర్ సిటీ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మూసీ సుందరీకరణ పనులు ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతాయని హామీ ఇచ్చారు. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ పనులు జరిగితీరుతాయని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తోందని తెలిపారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశమే లేదని ఆయన వ్యాఖ్యానించారు.

తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. రోహిత్ మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోకుండా... పదవులు ఇస్తున్న బీజేపీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందని భట్టివిక్రమార్క తెలిపారు. న్యాయశాఖ దీనిపై పని చేస్తోందని చెప్పారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడించారు. రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్ కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవి ఇచ్చారని మండిపడ్డారు. దేశంలోని దళితులు, ఆదివాసీలకు గౌరవం లేకుండా బీజేపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి బీజేపీ పదవులు ఇస్తుందని దుయ్యబట్టారు. వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని... బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమని చెప్పారు. ప్రతి పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. రోహిత్ వేముల చనిపోతే ఆయన కుటుంబాన్ని కేసీఆర్ కనీసం పరామర్శించలేదని విమర్శించారు. యూనివర్సిటీల సంక్షేమాన్ని ఏ రోజూ పట్టించుకోలేదని మండిపడ్డారు.

# కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం

## - కమిషన్‌ను సర్కారు తప్పుదోవ పట్టిస్తున్నది :హరీశ్‌రావు విమర్శ

హైదరాబాద్,**జులై11(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం మీద ఏర్పాటైన పీసీ ఘోష్ కమిషన్‌ను కాంగ్రెస్ సర్కార్ తప్పుదోవ పట్టిస్తున్నదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. శుక్రవారం ఆ కమిషన్‌కు ఆయన అదనపు సమాచారం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కమిషన్ గురువారం సమయమిచ్చిందనీ, కానీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వైద్య పరీక్షలు ఉన్న నేపథ్యంలో రాలేకపోతున్నట్టు కమిషన్‌ను అనుమతి కోరగా అంగీకరించిందని చెప్పారు. వారిచ్చిన సమయం ప్రకారం, శుక్రవారం కమిషన్‌ను కలిసి మా వద్ద ఉన్న అదనపు సమాచారాన్ని అందించామన్నారు. మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను దష్టిలో పెట్టుకొని మా వద్ద ఉన్నంత మేరకు కమిషన్‌కు స్పష్టమైన సమాచారం ఇచ్చామని తెలిపారు.

” మేం ఇప్పుడు ప్రభుత్వంలో లేము. డాక్యుమెంట్స్ అన్ని ప్రభుత్వం వద్ద ఉంటాయి. సమాచారం కోసం చీఫ్ సెక్రెటరీ, జీఏడీ సెక్రెటరీ, ఇరిగేషన్ సెక్రెట్రరీకి లేఖ రాశా. ఆ రోజుల్లో తీసుకున్న క్యాబినెట్ నిర్ణయాలు, క్యాబినెట్ నోట్ వంటి సమాచారం కావాలని లేఖల రూపంలో అడిగా. కాని వారి నుంచి స్పందన రావడం లేదు. మా వద్ద అందుబాటులో ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి నివేదిక రూపంలో ఇచ్చాం. మా సమాచారం ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి ఆరు సార్లు క్యాబినెట్ నిర్ణయాలు జరిగాయి. ఆ ఆరుసార్లు క్యాబినెట్ ఆమోదం పొందిన డాక్యుమెంట్లు కమిషన్‌కు అందించాం. మూడు సార్లు శాసనసభ ఆమోదం కూడా పొందింది. ఎప్పుడెప్పుడు జరిగాయి, జరిగిన చర్చ, ఇతర అంశాలనూ కమిషన్‌కు అందించాం.లెజిస్లేచర్ అప్రూవల్ క్యాబినెట్ కంటే కూడా ఉత్తమమైనటు వంటిది” అని హరీశ్‌రావు వివరించారు. ”కమిషన్ ఆన్ గోయింగ్ కనుక ఆ వివరాలు బయట పెట్టలేను. సందర్భం వచ్చినప్పుడు పూర్తిగా ఆ వివరాలు బయట పెడతాం. ఇంతకు మించిన వివరాలు ఉన్నాయి. కానీ ప్రభుత్వం మేం అడిగినా ఇవ్వడం లేదు. కమిషన్‌కు అందించిన సమాచారం మాకు ఇవ్వాలని అడిగితే ప్రభుత్వం ఇవ్వడం లేదు. పారదర్శకంగా ఉండాలనుకుంటే మాకు ఆ వివరాలు ఎందుకు ఇవ్వడం లేదు” అని హరీశ్‌రావు ప్రశ్నించారు. అంతేకాక ప్రజాభవన్‌లో జరిగింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదనీ, కాంగ్రెస్ తెలంగాణకు 50 ఏండ్లుగా చేసిన మోసాలకు కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని విమర్శించారు. ఉమ్మడి ఏపీలో సెక్షన్ 3ని సాధించింది కేసీఆర్ అని గుర్తు చేశారు. ట్రిబ్యునల్ ఆయన వల్లే వచ్చిందన్నారు. సీఎం రేవంత్ అతి తెలివి ప్రదర్శిస్తున్నారని వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్

# రాజీనామా ఆమోదం

## పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు

హైదరాబాద్,**జులై11(జర్నలిస్ట్ వార్త):** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన ముగ్గురు కౌన్సిల్ మెంబర్స్‌ను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్ ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.

## ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు

# అమెరికా షాక్!

హైదరాబాద్,**జులై11(జర్నలిస్ట్ వార్త):** అమెరికా వెళ్లాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం షాకిచ్చింది. వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు యాక్ట్ కింద నాన్-ఇమిగ్రేషన్ వీసాల ఫీజును పెంచింది. ఈ ఫీజును రూ. 26 వేలకు పెంచింది. అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు కూడా ఈ ఫీజు వర్తిస్తుంది. అమెరికా పర్యటనకు, ఉన్నత విద్యకు, ఉద్యోగం కోసం వెళితే ఈ ఫీజును చెల్లించవలసి ఉంటుంది. టూరిస్ట్ వీసా ఫీజును రూ. 16 వేల నుంచి రూ. 40 వేలకు పెంచింది.



యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లను చెల్లించవలసి ఉంటుంది. అంటే రూ. 21,400 చెల్లించాలి. ఈ మొత్తాన్ని వెనక్కి ఇవ్వరు. దీనికి అదనంగా సర్‌ఛార్జీని వసూలు చేస్తారు. వీసా జారీ చేసే సమయంలో ఈ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.బీ1, బీ2 (టూరిస్ట్ అండ్ బిజినెస్ వీసాలు), ఎఫ్ అండ్ ఎం (విద్యార్థి వీసాలు), హెచ్1బీ (వర్క్ వీసా), జే (ఎక్స్‌చేంజ్ విజిటర్ వీసా) వీసాలకు ఈ మొత్తం చెల్లించవలసి ఉంటుంది. డిప్లొమాటిక్ వీసా కలిగిన వారికి మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చింది. విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పర్యాటకులు, వ్యాపారం కోసం ప్రయాణాలు చేసే వారిపై ఈ ఫీజుల ప్రభావం పడనుంది.బీ2 టూరిస్ట్ వీసా ఖర్చు ప్రస్తుతం రూ. 15 వేలుగా ఉంటే, ఇప్పుడు అదనంగా ఇంటిగ్రిటీ ఫీజు కింద రూ. 21 వేలు చెల్లించవలసి ఉంటుంది. దీంతో మొత్తం ఖర్చు రూ.35 వేలు దాటుతుంది. హెచ్1బీ వీసా ధర ఇప్పటి వరకు స్వల్పంగా ఉంది. కానీ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ప్రకారం భారీగా పెరిగింది.

ఇదిలా ఉండగా, వీసా ఇంటిగ్రిటీ ఫీజును కొన్ని సందర్భాలలో వెనక్కి ఇస్తారు. వీసా హోల్డర్ అమెరికాలో ఉన్న సమయంలో ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే తిరిగి ఇస్తారు. అలాగే ఐ-94 గడువు ముగియడానికి ఐదు రోజుల కంటే ముందుగా అమెరికాను విడిచి వెళ్లిన వారికి కూడా చెల్లిస్తారు.ఈ వీసా ఫీజుల పెంపు 2026 సంవత్సరం నుంచి అమలులోకి రానుంది.

# పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

## పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

## అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

అమరావతి,**జులై11(జర్నలిస్ట్ వార్త):** జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల పక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు- కానున్న జీఎస్టీ -ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

## ఏపీ మద్యం కుంభకోణం కేసులో

# నిందితుల ఆస్తుల జప్తు

## విజయవాడ కోర్టు అనుమతి

### రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు

### ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీలోగా నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వారి ఆస్తులను జప్తు చేసేందుకు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీ లోపు నోటీసులు ఇవ్వాలని కేసు దర్యాప్తు చేస్తున్న అధికారికి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. జప్తు చేయనున్న వాటిలో, గతంలో ఎన్నికల సమయంలో చిల్లకల్లు వద్ద పట్టుబడిన రూ. 8 కోట్ల నగదు కూడా ఉంది. అలాగే డిస్టిలరీలు, నిందితుల అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించిన ఆస్తులు ఉన్నాయి.

# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

హైదరాబాద్,**జులై11(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది.ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

## మోహన్ భగవత్ వ్యాఖ్యలు

## మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

## భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్

న్యూఢిల్లీ,**జులై11(జర్నలిస్ట్ వార్త):** రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశ మవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవుతాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు. దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సంఘ్ భావిస్తోందని నాడు రౌత్ వ్యాఖ్యానించారు. అయితే, దీన్ని భాజపా కొట్టిపారేసింది. ఇప్పుడు భాగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.



జర్నలిస్ట్ వార్త

శనివారం 12 జులై 2025

# విద్యార్థుల సమస్యలు పరిష్కారం చెయ్యాలి

## ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్




**వర్ధన్నపేట/జులై11:** విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కారం చెయ్యాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వర్ధన్నపేట మండల కార్యదర్శి ఇస్లావత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 8150 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి రోడ్ పైన బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యాలు, తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని, పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగింపు ఉద్యమం ఉదృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేశ్వరి, అక్షిత, అశ్విని, శివాని, పౌర్ణమి, సాయి గణేష్, మోనో, చరణ్, కార్తీక్, జస్వంత్, సాత్విక్,అన్వేష్, అభినయ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/జూలై11(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం కాటారం మండలం, దామెరకుంట లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, గంగారం మోడల్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. దామెరకుంట గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ సందర్భంగా పాఠశాలలో పరిశుభ్రత కరువైందని గుర్తించి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్ పరిశీలించి వంట కోసం తతెచ్చిన కూరగాయలు పరిశుభ్రంగా లేకపోవడం, వంటగదిలో ఈగలు ఉండడం, వంటగది పరిసరాలు ఆపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, ఆహార తయారీ ప్రదేశాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకూడదని, పాఠశాలలో పరిశుభ్రత, పారిశుద్య ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. తాను. మళ్ళీ తనిఖీకి వస్తానని మార్పు రాకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట గది, డైనింగ్ హాల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాని హెచ్చరించారు. వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ , స్టోర్ రూమ్, డార్మెటరీలను పరిశీలించి విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. కొన్ని చోట్ల భవనం పెచ్చులు ఊడుతున్నాయని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో తరగతి గదులు సరిపోవడం లేదని ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా పాఠశాల వెనకాల నిరుపయోగంగా ఉన్న జూనియర్ కళాశాల భవనాన్నీ పరిశీలించి మరమ్మతులు చేసి అందుబాటులోకి తేవాలని టి.ఎస్ ఈడబ్ల్యుఐడిసి ఈ.ఈ కి తక్షణమే ఫోన్ చేసి ఆదేశించారు.అనంతరం గంగారంలోని తెలంగాణ మాడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. పాఠశాల వెనుకాల గల హాస్టల్ భవనాన్ని పరిశీలించి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల భవనం ముందు కొంత మేర మిగిలిన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పాఠశాల విద్యార్థుల కోసం వంట గది నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ప్రధానోపాధ్యాయులు కోరగా నిధులు మంజూరు చేస్తామని హాస్టల్ భవనం లో గీజర్లతో పాటు కావలసిన మౌలిక వసతుల కల్పనకు నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**గణపురం/జులై11(జర్నలిస్ట్ వార్త):** గంజాయి అమ్మకాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ మల్లేష్ అన్నారు. శుక్రవారంగణపురం మండలం గాంధీనగర్ గ్రామం లో పట్టుకున్న గంజాయి కేసు గురించి చిట్యాల సిఐ డి. మల్లేష్ మాట్లాడుతు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ రేఖ అశోక్ గణపురం తమ సిబ్బందితో గాంధీనగర్ గ్రామం శివారులో ఒక వేపచెట్టు కింద అనుమానంగా ఉన్న వ్యక్తిని పట్టుకొనుటకు అతని వద్దకు వెళ్లగా అతడు పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకొని పంచుల సమక్శం లో విచారించగా అతడు తన పేరు బెద్దల శ్రీనివాస్ తండ్రి రాజయ్య, వయసు: 19 సం , వెంకటేశ్వర్లపల్లి అని చెప్పి తను గత కొంత కాలంగా హైదరాబాద్లోని ఒక పబ్లో వర్కర్గా పని చేస్తూ, అదే క్రమంలో మహారాష్ట్ర రాష్ట్రం లోని బల్లర్శ ప్రాంతం నుండి వచ్చిన వ్యక్తి సల్మాన్ మాజీత్ ఖాన్ తో పరిచయం ఏర్పడి, ఆ తరువాత అతడు మహారాష్ట్ర లో గంజాయి తక్కువ ధరకు దొరుకుతుంది అని చెప్పగా, అట్టి వ్యక్తి తన పబ్ లో పని చేయడం కంటే ఆ ప్రాంతం లో తక్కువ ధరకు గంజాయి కొనుకొన్ని వచ్చి ఇక్కడ అమ్మితే ఎక్కువ లాభం వస్తుంది అని నిశ్చయించుకొని అట్టి విషయంను శ్రీనివాస్ తన గ్రామం లోని తన బాల్య మిత్రుడు అయిన జనగం ప్రేమ్ తేజ్ తో చెప్పగా అతడు నువ్వు తీసుకరా నేను ఇక్కడ భూపాలపల్లి ,రామప్ప కాలనీ ,ఘనపురం లో అమ్మి పెడుతా వచ్చిన లాభం నీ చేరి సగం తీసుకుందాం అని అన్నాడు, శ్రీనివాస్ దీనికి అంగీకరించి మహారాష్ట్ర రాష్ట్రం లోని బల్లర్శ ప్రాంతం నుండి సల్మాన్ మాజీత్ ఖాన్ ద్వారా, గంజాయి ని గతం లో పలుమార్లు తీసుకొని వచ్చి భూపాలపల్లి, ఘనపురం పరిసర ప్రాంతం లో అమ్ముతున్నారు. అదే క్రమంలో తేదీ 09.07.2025 రోజున గంజాయి తేవడం కోసం రైలు ద్వారా మహారాష్ట్ర లోని బల్లర్శ కి వెళ్ళి సల్మాన్ మాజీత్ ఖాన్ దగ్గర ఒక కేజి గంజాయి కొని తిరిగి వస్తు గాంధీనగర్ క్రాస్ రోడ్డు వద్ద దిగి ఆ గ్రామ శివారులోని ఒక వేప చెట్టు కింద కూర్చోని ప్రేమ్ తేజ్ కోసం చూసే క్రమం లో ఘనపురం ఎస్సై రేఖ అశోక్ తన సిబ్బంది తో వెళ్ళి పట్టుకోవడం జరిగింది అని తెలిపారు.



# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**తల్లాడ/జులై11(జర్నలిస్ట్ వార్త):** దభారతీయ జనతా పార్టీ డైనమిక్ లీడర్ బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం తల్లాడ మండల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం లో గర్భిణీ స్త్రీలకు ఫ్రూడ్స్ పంపని చేశారు. ఈ కార్యక్రమం ల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ . సీనియర్ నాయకులు యద్దనపూడి శ్రీనివాస్ . ప్రధాన కార్యదర్శిలు రాయల రమేష్ పెరిక కిరణ్. మహిళా అధ్యక్షురాలు నన్నపనేని శారద కార్యదర్శి చల్లా నరేష్. మాజీ ఉపాధ్యక్షులు సంగీతం సాయి చందు. నాయకులు కటికి నరసింహారావు సమ్మెట రాంబాబు. కొత్త సత్యనారాయణ రెడ్డి, పీహెచ్సీ వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ తదితలు పాల్గొన్నారు.

# కాటారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/జూలై11(జర్నలిస్ట్ వార్త):** కాటారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.మండలంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి లో వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకుని ఎంత మందికి నోటీసులు జారీ చేశారని ప్రశ్నించారు. మొత్తం మండలంలో 5,610 భూభారతి దరఖాస్తులు వచ్చాయని అందులో 412 మంది దరఖాస్తు దారులకు నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపగా,భూ భారతి లో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆగస్ట్ 15 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు డిటి రామ్మోహన్, ఆర్.ఐ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మంద పై కుక్కల దాడి

## 11 గొర్రెలకు గాయాలు 4 మృతి..

### కుక్కలు నియంత్రణకు చర్యలు చేపట్టాలి.

### జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.



**చెన్నారావుపేట/జూలై11(జర్నలిస్ట్ వార్త):** కుక్కలు నియంత్రణకు చర్యలు చేపట్టాలని జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండలని కి చెందిన కోరే బాబు,అల్లి బిక్షపతి గొర్రెల మంద పై కుక్కలు దాడి చేయగా 11 గొర్రెలు తీవ్ర గాయాల పాలయ్యాయి, నాలుగు గొర్రెలు చనిపోవడం జరిగింది, విషయం తెలుసుకొని జీఎంపీస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి,స్థానిక వెటర్నరీ డాక్టర్ మంగిలాల్ కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా గాయపడిన గొర్రెలకు చికిత్స అందించారు, అనంతరం మధుకర్ మాట్లాడుతూ గొర్రెల మందల పై కుక్కలు దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, గొర్రెల కాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల నియంత్రించే విధంగా కృషి చేయాలని కోరారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు..



**చెన్నారావుపేట/జూలై11 (జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కందికొండ రాజు ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. ఆ విషయం తెలుసుకున్న తన మిత్రులు రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి, 12 వేల రూపాయలుఆర్థిక సహాయం అందించారు. సహాయం చేసిన వారిలో పాత ముగ్ధంపురం గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ ముత్యాల కుమారస్వామి, శివాని విద్యాసంస్థల డైరెక్టర్ ననువాస రమేష్ మాజీ ఉపసర్పంచ్ నను మాస కరుణాకర్ గౌడ్, రామ గోని రాము, కంది మాధవరెడ్డి మాచర్ల రమేష్, గో డిశాల మల్లయ్య, సుంకరి రాజు, శంకేసి రంజిత్ కుమార్, తదితరులు వున్నారు.

# వైన్స్ లో చోరీ కి పాల్పడ్డ నిందితుల అరెస్టు




**పర్వతగిరి/జూలై11(జర్నలిస్ట్ వార్త):** ఏనుగల్ లోని రాజన్న వైన్స్ లో ఇటీవల జరిగిన దొంగతనంలోని నిందితులు అయినా నాంపల్లి లక్ష్మణ్, మేకల అనుదీప్, గాజ నాగచైతన్య, నలుగురు మైనర్లను పర్వతగిరి పోలీసులు శుక్రవారం పట్టుకొని ముగ్గురి రిమాండ్కు తరలించారు.వారి వద్ద నుండి రూ.20వేల నగదును రికవరీ చేయడమైనది, 04 సెల్ ఫోన్లు మరియు 2 డియో స్కూటీ లను స్వాధీన పరచుకొన్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# విషజ్వరాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - కన్నాయిగూడెం. పిహెచ్సి వైద్యాధికారి డా. అభినవ్.

**ఏటూరునాగారం/జులై11(జర్నలిస్ట్ వార్త):** కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అభినవ్ విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.శుక్రవారం ఈ సందర్భంగా రాజన్నపేట సబ్ సెంటర్ లోని గుట్టల గంగారం గ్రామాన్ని సందర్శించి వైద్యశిబిరం నిర్వహించమన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించి జ్వర లక్షణాలతో ఉన్న రోగులకు ఆర్డిటీ పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత మందులు పంపిణీ చేసి లార్వా ఉన్న కంటైనర్లను తొలగించారు. ప్రజల జ్వరాల నివారణకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం రాజన్నపేట సబ్సెంటర్ పరిధిలోని ఆర్ఎంపి క్లినిక్



సందర్శించి. అవసరం లేని యాంటిబయాటిక్స్ వాడకూడదని సూచించి. జ్వర కేసుల గురించి ఎప్పటికప్పుడు పిహెచ్సి కు తెలియజేయాలని



ఆదేశించారు. డీపీఎంవో సంజీవరావు. హెచ్ఈ సుజాత. హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్. ఎఎన్ఎం సవిత మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణి

## సామాజిక సేవ కార్యకర్త షేక్ లతీఫ్



**వైరా/జూలై11(జర్నలిస్ట్ వార్త):** ఉన్నత. పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సామాజిక సేవ కార్యకర్త షేక్ లతీఫ్ పుస్తకాలు పంపిణిచేశారు.మాట్లాడుతూ నారపనేనిపల్లి గ్రామంలో ఉన్నత. పాఠశాలను సందర్శించి . చదువుకుంటున్న విద్యార్థులకు 17. మందుకి ఒక్కొక్కరికి . ఐదు నోటు పుస్తకాలు మరియు . పెన్నులు విద్యార్థులకు సహకారం అందించమన్నారు . ఈ కార్యక్రమంలో. పాఠశాల . ప్రధాన ఉపాధ్యాయులు బృందం మరియు సిరిపురం గ్రామానికి చెందిన పాఠశాల మాజీ చైర్మన్ . గద్దల కమలాకర్ రావు వాకదాని శ్రీనివాసరావు . తదితరులు పాల్గొన్నారు
.

# మతిస్థిమితం లేని ఇద్దరినీ అన్నం ఫౌండేషన్ కు తరలించిన వైరా ఏసిపి రెహమాన్



**వైరా/జూలై11(జర్నలిస్ట్ వార్త):**
వైరా పట్టణ పరిధిలో మతిస్థిమితం కోల్పోయి రోడ్డుపై భిక్షాటన చేస్తూ తిరుగుతున్న మహిళ ను ఒక వ్యక్తిని శుక్రవారం వైరా ఏసిపి రెహమాన్, ఎస్సై రామారావు చేరదీసి, సపర్యలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి భిక్షాటన చేస్తూ జీవితం కొనసాగిస్తు అన్న ఇద్దరినీ రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో రహదారి పక్కన నిద్రిస్తు చిరిగిన బట్టలు, పెరిగిన జుట్టుతో రోడ్లపై తిరుగుతుంటే పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి కడుపునిండా భోజనం పెట్టారు.ఆ ఇద్దరి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా వాళ్లు మాట్లాడిన బాష అర్థం కాలేదని ఏసీపి రెహమాన్ తెలిపారు.అన్నం ఫౌండేషన్ అనాధ ఆశ్రమంకి తరలించారు.స్థానికులు ఏసీపీ రెహమాన్ నీ ఎస్సై రామారావుని, సిబ్బందిని అభినందించారు. అనంతరం ఏసిపి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని సూచించారు. సేవా కార్యక్రమాల ద్వారానే మానవ జన్మకు సార్ధకత ఉంటుందని, ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచున వైరా హైవంతెన

## నిత్యం ప్రమాదాలకు కేరాఫ్ గా మారిన వైరా



**వైరా/జూలై11(జర్నలిస్ట్ వార్త):**వైరా సమీపంలో జాతీయ ప్రధాన రహదారిని అనుసంధానం చేస్తే వైరా నదిపై నిర్మించిన హై వంతెనపైన ప్రమా దపు అంచుల కొట్టుకుపోతుంది ఈ వంతెనపై వాహనాలు వెల్లినే వానికి పోతుంది ,వంతెన పై వాహనాలు ప్రయాణిస్తున్న సమయములో వంతెన మొత్తం ఊగుతుంది, వంతెన ప్రమాదానికి పొంచి ఉన్నదా, ప్రమాదం అంచుల ఉన్నదా వైరా లైవేలో వంతెన వ్యవహారంలో అధికారులు గుణపాఠం నేర్చుకుంటారా అనేది ప్రశ్నార్థికంగా మారింది, ,1 991 వ సంవత్సరంలో వైరా నదిపై ఈ వంతెనను నిర్మించారు, అప్పటి ముఖ్యమంత్రి నేదురమ మలి జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేశారు1992 సంవత్సరంలో ఈ వంతెన నిర్మాణం పూర్తి చేశారు అయితే రెండేళ్ల తర్వాత1995 లోనే వంతెన కృంగిపోయినది దీంతో అప్పట్లో ఈ ఈ వంతెనకు మరమ్మతులు చేశారు, అయితే గత కొన్ని సంవత్సరాలగా ఈ వంతెన మరల ప్రమాదకరముగా మారినది జాతీయ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు వంతెన పై ప్రయాణిస్తున్నాయి ఈ వాహనాలు వంతెన పై ప్రయాణిస్తున్నప్పుడు భూకంపం మాదిరిగా ఉంటుందని, ప్రయాణికులు బాటసారులు ప్రజలు అనుకుంటున్నారు,

# దేవనూరు గ్రామంలో ఘనంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ధర్మసాగర్/జులై 11 (జర్నలిస్ట్ వార్త):**
ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామం శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ ప్రియతమ నేత రైతుబంధవుడు, సోడశపల్లి వాస్తవ్యుడు వరంగల్ జిల్లా ముద్దు బిడ్డ జనగామ నియోజకవర్గ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి62 జన్మదినం ఘనంగా జరుపుకున్నారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుడివెనుక దేవేందర్ వారి అభిమానులు ఈ కార్యక్రమంలో వారు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న సతుపల్లి నారాయణ స్కూల్







**సత్తుపల్లి/జూలై11(జర్నలిస్ట్ వార్త):**
నారాయణ స్కూల్ సతుపల్లిలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి తల్లి దండ్రులు సంతోషం గా పాల్గొని, మొక్కల ప్రాముఖ్యత గురించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మొక్కలు మన జీవితానికి ఎంత ముఖ్యమో తెలియజేశారు.ప్రిన్సిపాల్ రామ్మూర్తి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కలిగించేందుకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ జ ఎం రామ్‌కీ , ఆర్ ఐ క్రాంతి , ఈ చాంప్స్ కోఆర్డినేటర్ వినోదలక్ష్మి, హై స్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్ , ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ పాల్గొని విద్యార్థులకు ఏవో జగదీశ్ ,అకడమిక్ డీన్ రవీంద్ర , వైస్ ప్రిన్సిపాల్స్ రమ్య, అనుషా , ఉపాధ్యాయులు కూడ ముద్రిత హర్షంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ వనమహోత్సవం ద్వారా విద్యార్థులు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ లో తమ పాత్రను గుర్తించి, మరింత చైతన్యం కలిగించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కావాల్సింది ఆర్డినెన్సు తో కాదు



**పర్వతగిరి/జూలై11(జర్నలిస్ట్ వార్త):**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కావాల్సింది ఆర్డినెన్సు తో కాదని పర్వతగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. శు క్రవారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ ఘరానా మోసం రాష్ట్రపతికి బిల్లు పంపి రాష్ట్రంలో ఆర్డినెన్స్ డ్రామా చేస్తుందని ఆరోపించారు. బీసీలకు 42శాంతం కోటపై ఆర్డినెన్స్ కు రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం చట్టపరంగా వీలుకాదని తెలిసి సీఎం రేవంత్ చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మాట తప్పడం సీఎం రేవంత్ కు అలవాటేనని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం బీసీలకు 42 శాతం కోట ఇవ్వాల్సిందే అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు నాలుగు వేల పెన్షన్ ఇస్తామని మహిళలకు 2500 ఇస్తామని తులం బంగారం ఇస్తామని ఎలా హామీ ఇచ్చి తుంగలోదొక్కారన్నారు. అదేవిధంగా నేడు బీసీలను కూడా మాయమాటలతో తుంగలో తొక్కుతున్నారు అన్నారు.అవసరమైతే ముఖ్యమంత్రి ,తన సహచర మంత్రులను తీసుకొని ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఆమరణ నిరాహార దీక్ష చేయాలి తన ప్రాణాలైనా అర్పిస్తా కానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు ఇవ్వాల్సిందే అని కేంద్రప్రభుత్వం దగ్గర ఫైట్ చేసి రాజ్యాంగ సవరణ చేసి 9 వ షెడ్యూల్ లో పెట్టాలి అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అన్నారు.

# వన బోజనాలకు బైలెల్లిన మాల కులస్తులు

## - వన మైసమ్మకు మొక్కులు మాజీ ఎంపీటీసీ -మాడుగుల రాజు



**పర్వతగిరి/జూలై11(జర్నలిస్ట్ వార్త):**
పర్వతగిరి మండల కేంద్రంలో మాల కుల సంఘం ఆధ్వర్యంలో పాడి,పంట పచ్చగా ఉండాలని, సమస్త ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుతూ శుక్రవారం వన బోజనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఆషాడ మాసంలో వన బోజనాలకు ఐక్యమత్యంతో తరలివెళ్లారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ సమీపంలోని వన మైసమ్మ తల్లికి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు ఆధ్వర్యంలో మాల కుల సంఘ బాద్యులు ప్రత్యేక పూజలు చెల్లించి పసుపు-కుంకుమ వేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ రాజు మాట్లాడుతూ పాడిపంట చల్లగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ప్రతి ఏటా ఆషాడ మాసంలో మాల కుల సంఘం ఆధ్వర్యంలో మాల కుల సంఘం ఆధ్వర్యంలో వెళ్లడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇలా చిన్న,పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులతో కలిసి వన బోజనాలను రావడం వల్ల ఐక్యమత్యం పెరిగి కలిసి మెలిసి ఉంటారని, ఒకరి కష్టసుఖాల్లో మరొకరు భాగస్వామ్యం అవుతుందని అన్నారు. ఈ వేడుకల్లో కుల పెద్ద మనుషులు చిదురు మల్లేష్ నాదరపు నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు,చిదురు తిరుపతి, చెనమాల నర్సయ్య, పబ్బ శంకర్, తుంగ రాజు, చిదురు యాకయ్య,మాడుగుల అఖిల్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడానికె ఇందిరా మహిళా శక్తి సంబరాలు





## -ఏపీఎం ముక్కెరఈశ్వర్

**చెన్నారావుపేట/జూలై11(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత సాధించడానికి అడుగులు వేయడం జరిగిందన్నారు. శుక్రవారం చెన్నారావుపేటమండల కేంద్రంలోమరియు కందిగడ్డ తండాలో మహిళలను చైతన్య పరచడం కోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎం ముక్కెర ఈశ్వర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ మహిళలోకాన్ని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని.ఈ యొక్క కార్యక్రమాన్ని మహిళా లోకం అందరు కూడా వినియోగించుకుని వ్యాపారవేత్తలుగా ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో కూడా సబ్సిడీపై కోళ్ల పెంపకం పాల డైరీల నిర్వహణ, ఆర్టిసి బస్సులను మహిళా సంఘాలకు అద్దెకివ్వడం వడ్డీ లేని రుణాలను అందించడం తదితర అనేక కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు, ఇవన్నీ కూడా మహిళా సంఘాలు ఉపయోగించుకొని ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ ఆధ్వర్యంలో కళాకారులు తాళ్ల సునీల్ యోచన,పడిదం రాజేందర్ గాదెపాక బాబు కళా ప్రదర్శనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సీసీ లు ఓరుగంటి కట్టయ్య,మాదారపు మాణిక్యం,గోడిశాల మంజుల, పుప్పాల రజిత,సి ఏ లు సుధా,కోమల,ఆమనీ, మంజుల వీ వో అధ్యక్షులు, సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలి.

## డిపిఒ లక్ష్మీకాంత్



**వేలేరు/జులై11(జర్నలిస్ట్ వార్త):**వర్షాకాలం సంధర్భంగా వేలేరు మండల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని హనుమకొండ డిపిఒ లక్ష్మీ కాంత్ అన్నారు.శుక్రవారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల, కమ్మరిపేట, బండతండ, చింతలతండ, గ్రామాలలో డ్రైడే ఫ్రైడే పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా పర్యవేక్షించారు, ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్యకార్యక్రమాలు ఒహెచ్ఎస్ఆర్ ట్యాంక్స్, క్లీనింగ్, నూతన గ్రామపంచాయితీ బిల్డింగ్ ల నిర్మాణ దశలను తెలుసుకొని వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని కోరారు, కార్యక్రమంలో ఎంపిఒ భాస్కర్, వివిధగ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఎల్ ఎ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వేలేరు/జులై11(జర్నలిస్ట్ వార్త):**వేలేరు మండలకేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్థాలో వేలేరు మండల ముద్దుబిడ్డ జనగామ ఎంఎల్ఏ డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదివేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీచేశారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కీర్తి వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, సంపత్, జానీ, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మహెందర్, సురేష్, తిరుపతి, రాజు, ప్రభాకర్ రెడ్డి, కిరణ్పాల్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయసులోనే తోట స్రవంతిని కోల్పోవడం దురదృష్టకరం.

**నాకు నాలుగో కూతురు తోట స్రవంతి**

**గత 35ఏళ్లుగా స్రవంతి, స్రవంతి కుటుంబంతో అనుబంధం ఉంది**

**చిన్న వయసులోనే సర్పంచ్ గా ఎన్నికై గ్రామ ప్రజల హృదయాలను గెలుచుకుంది.**

**స్రవంతి లేని లోటు ఎవరూ పుడ్చలేనిది.**

**స్రవంతి పిల్లలకు తాతగా ఎల్లప్పుడూ అండగా ఉంటా**





**ధర్మసాగర్/జులై11(జర్నలిస్ట్ వార్త):** చిన్న వయసులోనే తోట స్రవంతి నీ కోల్పోవడం చాలా బాధాకరమని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం అన్నారు . హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట స్రవంతి దశ దిన కర్మ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని తోట స్రవంతి గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ సర్పంచ్ గానే కాకుండా వ్యక్తిగతంగా కూడా అనేక అభివృద్ధి, సేవ కార్యక్రమాలు చేసి అందరి మన్ననలు పొందిన సౌమ్యురాలైన తోట స్రవంతి గారిని కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని తెలిపారు. చిన్న వయసులోనే సర్పంచ్ గా ఎన్నికై గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్రవంతి ఈ రోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. నాకు ముగ్గురు బిడ్డలైతే స్రవంతిని నాలుగో బిడ్డగా భావించే వాడినని, అంతే ఆత్మీయంగా బిడ్డా అంటే డాడీ అని నన్ను పిలిచేదని అంతటి అనుబంధంతో మెదిలిన స్రవంతి 40ఏళ్ల వయసులోనే మరణించడం వ్యక్తిగతంగా నన్ను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని వెల్లడించారు. తోట స్రవంతి నాగరాజు గార్లతో కేవలం రాజకీయ అనుబంధం మాత్రమే కాదు కుటుంబ అనుబంధం కూడా ఉంది. అస్పత్రిలో చేరిన రెండు రోజులకే ఇలా జరగడం ఊహించని పరిణామం అని అన్నారు. ఇలాంటి విషాద సంఘటన నాగరాజు గారి కుటుంబానికి తీరని బాధను మిగిల్చిందని తెలిపారు. స్రవంతి లేని లోటు ఎవరూ పుడ్చలేనిదని ఆ భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించరు. స్రవంతి నాగరాజు ల పిల్లలకు ఒక తాత స్థానంలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దర్మసాగర్ లో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**ధర్మసాగర్/జులై11(జర్నలిస్ట్ వార్త):**కరింనగర్ పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర మాజీ అధ్యక్షులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ జన్మదిన వేడుకలు దర్మసాగర్ మండల కేంద్రము లొ ఘనంగా శుక్రవారం పార్టీ నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుతూ.సామాన్య కుటుంబంలో పుట్టి అచంలుఅంచలుగా ఎదుగుతు కార్పొరెటర్ స్తాయి నుండి కేంద్రమంత్రి గా రాష్ట్ర అధ్యక్షులు గా సెవలందించి ప్రజల మన్ననలు పొందారు పెదావారి కష్టాలు తెలిసిన బండి సంజయ్ గారు తన జన్మదిన సందర్భంగా కరింనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదొతరగతి చదువుతున్న



విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోడీ కానుకగా సుమారు 20.000 వెల సైకిల్ లనుపంపిని చెసి బండి సంజయ్ గారు పెదల పక్షపాతి అని తెలియ చెయడం జరిగింది ఈసందర్భంగా బండి సంజయ్ భవిష్యత్తు లొ మరిన్ని ఉన్నత పదవులు ఆశించాలని కొరుకున్నారు ఈకార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బైరాపాకా కుమార్ జిల్లా నాయకులు నిమ్మ సుదర్శన్ రెడ్డి నాగావేళ్ళి యుగేందర్ . పెరుమాండ్ల అమరెందర్ రెడ్డి. గారి జాల విరన్న దుస్సా రాములు గంకిడి వెంకట్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి లు శివ ప్రసాద్ రెడ్డి సందిప్ అనిరుధ్ కౌండిన్య పులా శ్రీనివాస్ తౌటిరెడ్డి రాజెశ్వర్ రెడ్డి బిజెవైఎం మండల అధ్యక్షులు గాజా శ్యాం సుందర్ మండల సెక్రటరీ బైరపాకా సురెష్ కార్యకర్తలు మరియు అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజన్సీలో వ్యాపారస్తుల జీరో దందాను, విచ్చలవిడి దోపిడీని అరికట్టాలి.

## ప్రశ్నిస్తే పెట్టు బడులు పెట్టరేమో నాని రైతులలో భయం..భయం - గౌని ఐలయ్య

**మహబూబాద్ బ్యూరో/జులై 11(జర్నలిస్ట్ వార్త):**

బయ్యారం,గంగారం, కొత్తగూడ తదితర మండలాల ఏజన్సీ గ్రామాలలో వడ్డీ వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని, అమాయక ఆదివాసీ,గిరిజన రైతు కుటుంబాలను అప్పుల ఊబిలోకి దించి, వారిని కోలుకోకుండా చేస్తున్నారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు.శుక్రవారం బయ్యారం మండలం కంబాలపల్లిలో జరిగిన ఏజన్సీ రైతుల సదస్సులో ఐలయ్య ప్రసంగిస్తూ, వ్యాపారుల ఆగడాలు, అంతా యింతా కాదని, వీరి వలలో చిక్కిన వారు బయటకు రాలేక చివరకు ఉన్న భూములను అమ్ముకునే కాడికి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . విత్తనాలను వ్యాపారులే ,రైతులకు సరఫరా చేస్తున్నారని,వీటికి బిల్లులు కూడా యివ్వకుండా, నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టడం వలన దిగుబడి రాక రైతులు నష్టపోయినా కొనుగోలు బిల్లులు లేనందున నష్టపరిహారాన్ని అడిగే హక్కు కూడా వారికి లేకుండా పోతుందని అన్నారు.వడ్డీ వ్యాపారులే రైతుల పాసు బుక్కులు తీసుకెళ్ళి, సొసైటీనుండి ఎరువులను తెచ్చుకొని వాటిని అదే రైతులకు అదనపు ధరకు విక్రయిస్తున్నారని, విత్తనాలు ,ఎరువులు,పురుగు మందులకు,కలుపు మందులకు కూడా బిల్లులు లివ్వటంలేదని,వీటన్నిటికీ అధికధరలు,అపరాధ వడ్డీలు వేసుకొని ,రైతు పంటను వీరే తీసుకొని, అందులో నుండి రికవరీ




చేసుకొంటున్నారని అన్నారు.పంట దిగుబడికి ఒకటిరెండు నెలల ముందు ఇచ్చే ఎరువులకు,పురుగు మందులకు కూడా 6 నెలల వడ్డీ తీసుకొంటున్నారని, పంటకు పెట్టుబడి పెడుతున్నందున రైతు పంటను వేరే చోట అమ్మనీయకుండా బయట మార్కెట్ కంటే క్వింటాలుకు 100,200 తక్కవ రేటుకు వీరు పంటను కొంటున్నారని, అధిక వడ్డీ, అపరాధ వడ్డీతో సహా రాబట్టుకొని మిగిలిన డబ్బులను కూడా సకాలంలో యివ్వకుండా, నెలల తరబడి ఆలశ్యం చేసి వారి వ్యాపారాల రొటేషన్ కు వాడుకొంటున్నారని విమర్శించారు. రైతులు బోర్ వేసుకోవాలంటే వ్యాపారస్తుడే బోరుబండిని మాట్లాడి వేయిస్తాడని, ఆబోరుకు కావాల్సిన మోటార్ ను వడ్డీ వ్యాపారులే యిపిస్తాడని, వీటీ ఖర్చుకు డబల్ రేటు వేసుకొని, వాటికి వడ్డీ వేసుకొని రైతుల పంటలనుండి జమ చేసుకొంటాడని అన్నారు. కొందరు వ్యాపారులు ఖండామానుల దోపిడీకి కూడా పాల్పడుతున్నారని, వీరి దోపిడీ దందా గురించి ఎవరికైనా చెబితే వారికి పెట్టుబడి పెట్టబోమని బెదిరిస్తుంటారని, వడ్డీ వ్యాపారం,పంటల కొనుగోలు వ్యాపారం చేస్తున్న వీరెవరికి లైసెన్సులు లేవని అన్నారు. కోట్ల రూపాయల ఏజేన్సీ గ్రామాలలో జీరో వ్యాపార దందాకు పాల్పడుతున్న వీరి దోపిడీని ప్రభుత్వాధికారులెవరూ పట్టించుకోవటం లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అడ్డూ అదుపూ లేకుండా సాగతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. గతంలో విప్లవ పార్టీ ఆధ్వర్యంలో రద్దయిన వడ్డీ వ్యాపారుల, దోపిడీ



తిరిగి తలెత్తడమే కాకుండా ,ఏజన్సీ వాసులను పీల్చి పిప్పి చేస్తున్నదని, దోపిడీని అరికట్టడానికి ఏజన్సీ రైతాంగం ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. గిరిజన ఆదివాసి రైతులను తమ కంబధ హస్తాల్లో బందించి, వారిని నిలువు దోపిడీ చేస్తున్న జీరో వ్యాపారుల దందాను అడ్డుకోవటానికి దశల వారీ ఆందోళనకు సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపునిచ్చారు.పార్టీ డివిజన్ నాయకులు బానోత్ నర్సిహా అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బండారి ఐలయ్య, పార్టీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, యాకన్న, మోకాళ్ళ మురళీ క్రిష్ణ, పూనెం బిక్షంలు ప్రసంగించారు. అనంతరం కంబాలపల్లిలో ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు,రాకేష్, గంగారపు బిక్షపతి,చింతా క్రిష్ణ, కుక్కమూడి జనార్దన్,అవిరె నారాయణ, చందు వీరన్న,శోభన్,భూక్యా రాము,బానోత్ హెూలీ,పూనెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి గా భాధ్యతలు స్వీకరించిన టి. మహేష్



**ఖమ్మం/జూలై11(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి గా టి. మహేష్ శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయం లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

# అందుబాటులో యూరియా



ధర్మసాగర్/జులై11(జర్నలిస్ట్ వార్త): ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం యొక్క ఎరువుల గోదామును శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ మరియు హనుమకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా పిఎసిఎస్ కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంటుందని రైతులు వదంతులు నమ్మదని ఇప్పటికి అవసరానికి మాత్రమే తీసుకువెళ్లాలని రైతులను కోరారు సహాయ వ్యవసాయ సంస్థలకు రాజ్ కుమార్ మాట్లాడుతూ అక్రమ నిల్వలో చేసిన గడువు తీరిన మందులు అమ్మిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి వెంట దివ్య వ్యవసాయ విస్తరణ అధికారి ఉన్నారు..

# యుద్ధం ఎవరి కోసం రాష్ట్ర సదస్సును కార్యక్రమని విజయవంతం చేయ్యాలి

**వర్ధన్నపేట/జులై11(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక ఆధ్వర్యంలో యుద్ధం ఎవరికోసం అనే అంశంపై ఈనెల 13వ తేదీన వరంగల్ లో రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని రివ ల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ వరంగల్ ఎల్బీనగర్ లో అబ్బన్స్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 13వ తేదీన ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతున్న ఈ సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వినాయక రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రజాసామిక వేదిక కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సిపిఐ సహకార్య టి శ్రీనివాసరావు ఇనాం జాతీయ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ ఆర్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జే చలపతి రావు ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు గుర్రం విజయ్ కుమార్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా భారత్ బచావో వెంగల్ రెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ తదితరి నాయకులు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు



# గౌరవెల్లి కెనాల్ ప్రాజెక్టు సేకరణ భూ బాధితులకు అవగాహన సదస్సు




**వేలేరు/జులై11(జర్నలిస్ట్ వార్త):**వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామం నుండి గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారార్ధం అవగాహన సదస్సును శుక్రవారం వేలేరు మండలకేంద్రంలోని రైతువేదికలో తహశీల్దార్ కోమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధిగా ఆర్డిఒ రమేష్ రాథోడ్ హాజరై మాట్లాడుతూ గౌరవెల్లి కెనాల్ ప్రాజెక్టు కింద దాదావుగా 19.5ఎకరాల భూములు కోల్పోతున్న రైతుల భూములను సర్వే చేయడం జరిగిందని ఇలాంటి వారికి అవార్డు ప్రకటించడం జరిగింది కనుక ఇంకా ఎవరైనా తమభూములను కోల్పోతున్నట్లుగా భావిస్తే సంబందిత రైతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డిఒ రమేష్, తహశీల్దార్ కోమి, నీటిపారుదలశాఖ డిఇ చైతన్య, ఆర్ ఐ సురేందర్, సర్వేయర్ కవిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా వనమహోత్సవం





**సత్తుపల్లి/జులై11(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లిలోని స్థానిక గుడిపాడు రోడ్డులో గల త్రివేణి పాఠశాలలో శుక్రవారం హంరితహారం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా త్రివేణి పాఠశాలలో 'మొక్కలు నాటీ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఎస్సైఅశోక్ హాజరై పాఠశాల ఆవరణలో విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు పెంపకం ఎంతో ప్రాముఖ్య మైనాధన్నారు.ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ కాసేంపస్ ఇన్-బార్జ్ ఇన్-బార్జ్ వంశీ, వైస్-ప్రిన్సిపాల్ శ్రీపద్మ హైస్కూల్ -ఇన్ చార్జ్ పవన్. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వినారులు పాల్గోన్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాలు అందచేత

## ధ్రువపత్రముల పరిశీలన -జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కె. శిరీష







**మహబూబాబాద్ భ్యూరో/ జూలై11(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు తెలియజేయునదేమనగా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము మహిళ, శిశు, దివ్యాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ , తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను శారీరక వైకల్యం గల వారికి, అంధులకు, మానసిక దివ్యాంగుల సహాయార్ధం రెట్రోఫిటెడ్ మోటర్ వెహికల్స్, బ్యాటరి వీల్ చైర్, ల్యాప్ టాప్, 5జి స్మార్ట్ ఫోన్లు, బోధన మరియు అభ్యాసానికి సంబంధించిన సహాయ ఉపకరణములను ఉచితముగా పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనది. ఇందుకు గాను గతంలో దరఖాస్తులు చేసుకున్న దివ్యాంగులు సంబంధిత అన్ని ఒరిజినల్ ధ్రువపత్రములతో మరియు 2 జిరాక్స్ సెట్స్ తో ఈనెల 15 నాడు కలెక్టర్ కార్యాలయం, మహబూబాబాద్ నందు హాజరుకాగలరని ,జిల్లా సంక్షేమ అధికారి శిరీష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, మహబూబాబాద్ లో అన్ని కార్యాలయ పనివేళలో సంప్రదించగలరని తెలియజేయడమైనది. ఇతర వివరములకు ఫోన్ నెం. 8978698912, 9177260816 ను సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర సంక్షేమ పధకాల పై అవగాహన సదస్సు




**బయ్యారం/జులై11(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కాచనపల్లి గ్రామ పంచాయతీ పరిదిలోగల కిష్టాపురం హబిటేషన్ కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిదిలో గల లింగగిరి హాబిటేషన్ నందు శుక్రవారం గిరిజనుల అభ్యున్నతికి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాల పై అవగాహన- కారక్రమం నిర్వహంచినారు." సురక్షి బీమా యోజన,.పిఎమ్ కిసాన్ రిజిస్ట్రేషన్ "లతో పాటు పలు పథకాల అమలు వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామ ప్రజలకు అవగాహన సదస్సును ఎంపిడిఓ విజయ లక్ష్మి ఆదేశాలతో శుక్రవారం సూపరింటెండెంట్ దైవాధీనం నిర్వహించారూ.ఈ కార్యాక్రమం లో సంబంధిత గ్రామ పంచాయితి కారదర్శుల, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు,అంగన్వాడి ఉపాద్యాయులు సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాలకు కరెంటు కష్టాలు..!



- ఇసుక, మట్టి తిప్పలు..!
- లబోదిబోమంటున్న లబ్ధిదారులు ..!
- ఏ పని పట్టుకున్నా.. వేలల్లో ఖర్చు..!

**మహబూబాబాద్ భ్యూరో/జులై11(జర్నలిస్ట్ వార్త):** నిరుపేదలకు గూడు కల్పించాలన్న సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల స్కీం ను అమలు చేస్తుంది.డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు180 ఇండ్లు మంజూరు జరిగింది.ఎంతో సంబురంగా ఆరంభించిన లబ్ధిదారులకు కరెంటు,ఇసుక,మట్టి కష్టాలు కృంగదీస్తున్నాయి. ఏ పని చేద్దా మన్నా వేల రూపాయలు ఖర్చు పెట్ట వలసి వస్తుందని తెలుస్తోంది. ఇందిరమ్మ ,ఇతర నిర్మాణ దారులు అధికంగా ఓపెన్ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టారు.అక్కడికి కరెంటు సౌకర్యం లేకపోవడం, కరెంటు సరఫరాకు వేలల్లో ఖర్చవుతున్నట్లు వాపోతున్నారు.ఉచిత ఇసుక కూపన్లు జారీ జరిగిన దూరప్రాంతాలు కేటాయించడంతో ట్రాక్టర్కు రూ.5,000 ఖర్చు వస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు మట్టి అనుమతులు ఇచ్చినప్పటికీ, కొందరికి వరంలా మారి, బాదితులు రవాణాకు వేలకు వేలు చెల్లించాల్సి వస్తుందని బాధను వెలుబుచ్చుతున్నారు.
ఆర్థిక స్తోమత లేని తమకు ఇండ్ల నిర్మాణలు భారంగా పరిణమించిందని ఆవేదన చెందుతున్నారు.ప్రభుత్వం చొరవ తీసుకొని కరెంటు సౌకర్యం,ఉచిత ఇసుక రవాణాకు సమీప వనరులను కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.లేని ఎడల ప్రభుత్వం ఎన్ని పథకాలు చేపట్టి నప్పటికి మౌళిక వనరులు సమాకూర్చే అవకాశం లేకుంటే ..పనులలో మరింత జాప్యం జరిగే అవకాశం ఉండి,పేదల చిరకాల స్వప్నం స్వంత ఇంటి కల కలలుగానే పరిస్థితులు ఉన్నాయి.

# విద్యుత్ సమస్యలపై ,రైతుల కోసం పొలం బాట

## కరెంటు టెక్నికల్ డిఈ హీరా లాల్



**బయ్యారం/జులై11(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని బయ్యారం గ్రామంలో రైతుల విద్యుత్ సమస్యలపై పొలంబాట కార్యక్రమంలో బయ్యారం కరెంట్ ఏఈ సుమన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా టెక్నికల్ హీరాలాల్ పాల్గొని మాట్లాడుతూ, రైతులు పొలంలోని విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగిన విద్యుత్తు లైన్లు కిందకు వేలాడుతూ కనిపిస్తున్న వాటిని విద్యుత్ అధికారులకు సమస్యను వివరించి పరిష్కరించుకోవాలని విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు అనేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతుల విద్యుత్ మోటార్లకు విధిగా కెపాసిటర్లను, ఉపయోగించి నాణ్యమైన విద్యుత్ ను పొందవచ్చు . లైన్ లోపాలను,కొత్త పోల్స్ వేసుకొని సరి చేసుకోవాలి. డిమాండ్ సైడ్ మేనేజ్మెంట్ చర్యలు అవసరం మేరకు ఉపయోగించుకోవాలి. వ్యక్తిగత భద్రత కోసం విద్యుత్ వినియోగంలో ఎర్తింగు ను విధిగా ఉపయోగించుకోవాలి. విద్యుత్ మోటార్లు, గృహోపకరణాల వాడకంలో వైర్ జాయింట్ లేకుండా పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసుకొని జాగ్రత్తలు వహించాలి.అనుభవం లేని , అజాగ్రత్తగా విద్యుత్ రిపేరు పనులు చేయరాదని అన్నారు.విద్యుత్ ప్రమాదాల సమయంలో విద్యుత్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 ను వినియోగదారులు ఉపయోగించుకోవాలి. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటేశ్వరరావు,సుంకర రజనీ, విద్యుత్ సిబ్బంది,వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట లో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవెయ్యాలి -మాజీ మంత్రి దయాకర్ రావు





**వర్ధన్నపేట/జులై11(జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవెయ్యాలని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో నూతన టిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం, మాజీ మంత్రి దయాకర్ రావు చేతుల మీదుగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వర్ధన్నపేట మండల విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు తూ ల్ల.కుమారస్వామి,పట్టణ అధ్యక్షులు గోధుమల.మధు ఏర్పాటు చేసుకోవడం జరిగింది,ఈ సందర్భంగా ముఖ్య అతిథులు దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బూటకపు,అమలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన చరిత్ర రేవంత్ రెడ్డిది అని నోరు తెరిస్తే అన్ని అబద్ధాల హామీలని చెప్పడం అలవాటుగా మారిపోయింది అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా ఎగరవేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జి చింతల.యాదగిరి,మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,మాజీ ఎంపీపీ అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,ఆత్మ చైర్మన్ గుజగోపాల్ రావు,వైస్ ఎంపీపీ చొప్పరి.సోమయ్య,ఇన్చార్జిలు గుజ్జ.సంపత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల. యెలెందర్ రెడ్డి, సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, దుగ్యల.మాధవ రావు,ఏరుగొండ వేణుగోపాలరావు, సుంకరి. సాంబయ్య అని అన్ని గ్రామాల మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటీసీలు, అన్ని గ్రామపార్టీ ల అధ్యక్షులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**బయ్యారం/జూలై11 (జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు కేంద్ర హెూం సహాయ శాఖ మంత్రి,మాజి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ జన్మదిన వేడుకలను శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో తెలంగాణకు అనేక నిధులు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురడం ఖాయమని, డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. హమిల పేరుతో కాంగ్రెస్ మాయ మాటలతో అధికారంలోకి వచ్చారని, అన్నారు.ఈ కార్యక్రమంలో వన్నం రామారావు, ఉపేంద్ర, శ్రీనివాస్, కురియాల చంద్రయ్య, లక్ష్మీపతి, రాంబాబు, నరేష్, ప్రేమ్ కుమార్, మహేష్, గాంధీ,ఊకే రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కడ కూడా సిండికేట్ ఏర్పాటైంది

## : యాంకర్ ఉదయభాను ఆవేదన!

సినీ పరిశ్రమలో అవకాశాలు లేక చాలాకాలంగా కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ప్రముఖ వ్యాఖ్యాత ఉదయభాను మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. టాలీవుడ్‌లో ప్రముఖ వ్యాఖ్యాతగా వెలుగొందిన ఉదయభాను అకస్మాత్తుగా తెరపై కనుమరుగయ్యారు.

పరిశ్రమలో అవకాశాలు కరువవడంతో గత ఏడాది ఓ సభలో ఉదయభాను భావోద్వేగానికి గురయింది. టీవీలో కనిపించి ఐదేళ్లు అయిందని, అయినా అలుపెరగని ప్రయత్నాలు చేయడం వల్లనే ఇంకా నిలబడ్డానని చెప్పుకొచ్చింది. ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మనసులో నుంచి తనను తుడిపేయలేరని వ్యాఖ్యానించింది. ఇప్పుడు మరోమారు అంతకు మించిన వ్యాఖ్యలనే ఉదయభాను చేసింది. తాజాగా, సుహాస్ హీరోగా నటించిన 'ఓ భామ అయ్యో రామ' సినిమా ప్రీరిలీజ్ వేడుకకు వ్యాఖ్యాతగా ఉదయభాను వ్యవహరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దర్శకుడు విజయ్ కనకమేడల.. వ్యాఖ్యాత ఉదయభానును చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ చాలా రోజుల తర్వాత ఉదయభాను మళ్లీ కార్యక్రమాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.దీనికి ఉదయభాను స్పందిస్తూ ఇదొక్కటే చేశానని, మళ్లీ చేస్తానన్న నమ్మకం లేదని పేర్కొంది. రేపు కార్యక్రమం ఉంటుంది. చేయాలనుకుంటాం, కానీ ఆరోజు వచ్చాక కార్యక్రమం మన చేతిలో ఉండదని, అంత పెద్ద సిండికేట్ ఎదిగిందంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. సుహాస్ మా బంగారం కాబట్టి ఈ కార్యక్రమం చేయగలిగానని చెప్పారు. ఉదయభాను చేసిన ఈ సంచలన వ్యాఖ్యల వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఉదయభాను వ్యాఖ్యలపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు. సిండికేట్ అయి తనను తొక్కివేస్తున్నారన్నట్లుగా వ్యాఖ్యలు చేయడం పరిశ్రమలో చర్చనీయాంశమైంది.



# మా సినిమాకు ప్రభుత్వ తోడ్పాటు అవసరంలేదు

## : ఆర్.నారాయణమూర్తి



పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. వివిధ సినిమాలకు ప్రభుత్వ రాయితీలు కావాలంటూ నిర్మాణ సంస్థలు విజ్ఞప్తులు చేస్తున్న ఈ తరుణంలో, తన సినిమాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అవసరం లేదంటూ ఆర్. నారాయణమూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు.స్వీయ దర్శకత్వంలో ఆర్. నారాయణమూర్తి నటించిన 'యూనివర్సిటీ పేపర్ లీక్' మూవీ వచ్చే నెల 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ థియేటర్లో పలువురు ప్రజా ప్రతినిధులు, సాహితీవేత్తలు, కవులు, కళాకారులు ఈ మూవీని వీక్షించారు. నారాయణమూర్తికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం నుంచి రాయితీలు వద్దని, సినిమాను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అద్దంకి దయాకర్ తాను ప్రభుత్వంతో మాట్లాడి 'యూనివర్సిటీ పేపర్ లీక్' సినిమాకి టాక్స్ లేకుండా చేస్తానన్నారని, అలాగే తమ శ్రేయోభిలాషి, ప్రముఖ కవి అందెశ్రీ కూడా ఈ సినిమాకి టాక్స్ రాయితీ ఇప్పించాల్సిందిగా దయాకర్ ను కోరారని, ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అయితే, తన సినిమాకు ట్యాక్స్ ఫ్రీ అవసరం లేదని నారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి తనకు ఏ సహకారం అవసరం లేదని, అయితే వారి నుంచి తాను కోరుకునేది ఈ సినిమాను ప్రమోట్ చేయడమేనన్నారు. సినిమా జనాల్లోకి వెళ్లేలా చేస్తే, ఏ మాత్రం సినిమా బాగున్నా జనానికి కనెక్ట్ అయి సక్సెస్ అవుతుందని అన్నారు.




# 'మహావతార్' విజువల్ వండర్‌లా ట్రైలర్

హొంబాలే ఫిలిమ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ 'మహావతార్ నరసింహ' విజువల్ వండర్, శక్తివంతమైన కథనంతో ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మహావతార్ నరసింహ ట్రైలర్ రిలీజ్ అయ్యింది. ట్రైలర్ అత్యద్భుతంగా వుంది. హిరణ్యకశిపుడు బ్రహ్మ దేవుడి వరం కోసం ఘోర తపస్సు చేసే సీక్వెన్స్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. విష్ణువుపై భక్తితో ప్రహ్లాదుడు, తన నాస్తిక తండ్రి హిరణ్యకశిపుడి నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటాడు. ప్రహ్లాదుడిని రక్షించడానికి దిగివచ్చిన విష్ణువు అవతారమైన మహావతార్ నరసింహుడి రాకతో ట్రైలర్ గూస్ బంప్స్ తెప్పించింది. ఎపిక్ విజువల్స్, అద్భుతమైన నేపథ్య సంగీతంతో ఈ ట్రైలర్ విజువల్ వండర్‌లా వుంది. సినిమా నెక్స్ లెవెల్ కి చేరుకుంది. భారతీయ చరిత్ర నుండి ఈ ఐకానిక్ కథను ఇంత అద్భుతంగా చూపడం ఇంతవరకు చూడలేదు.ఈ సందర్భంగా నిర్మాత శిల్పా ధావన్ మాట్లాడుతూ.. "శ్రీ నరసింహ, శ్రీ వరాహుల ఇతిహాస కథను ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రతి ఫ్రేమ్, ప్రతి క్షణం, ప్రతి హార్ట్ బీట్ ఈ గొప్ప కథకు ప్రాణం పోసింది. నర్సింహ గర్జన వస్తోంది"అని అన్నారు. దర్శకుడు అశ్విన్ కుమార్ మాట్లాడుతూ "మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ మొట్టమొదటి యానిమేటెడ్ ఫీచర్ ట్రైలర్‌ను ఆయన కృపతో ఆవిష్కరించారు. ఆధ్యాత్మిక ప్రయాణం ప్రారంభమైంది"అని తెలిపారు. మహావతార్ నరసింహకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హొంబలే ఫిలమ్స్ సమర్పణలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్ చైతన్య దేశాయ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 3డి లో ఐదు భారతీయ భాషలలో 2025 జూలై 25న విడుదలవుతోంది.

# డెకాయిట్ కథలో ఇద్దరూ హీరోలే

## : అడివి శేష్

తెలుగు సినీ ఇండస్ట్రీలో కథల ఎంపికలో, పాత్రల ఎంపికలో డిఫరెంట్ గా ఆలోచించే అతితక్కువ మంది నటులలో అడివి శేష్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. 'క్షణం', 'గూఢచారి', 'మేజర్' వంటి సినిమాలతో మంచి హిట్స్ అందుకున్న శేష్.. కేవలం నటుడిగానే కాదు, రచయితగా కూడా తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఇప్పుడు అతను నటించిన 'డెకాయిట్' అనే సినిమా కోసం ఓ వర్గం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్టుగా రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీ భాషల్లోనూ రూపొందుతున్న ఈ సినిమాకు షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో 'క్షణం', 'గూఢచారి' సినిమాల్లో సినిమాటోగ్రాఫర్‌గా పని చేసిన షానియల్.. ఈ సినిమాతో దర్శకుడిగా మారాడు. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో అడవి శేష్ మాట్లాడుతూ, "డాకాయిట్ అనే సినిమా రెండు ప్రధాన పాత్రల చుట్టూ తిరుగుతుంది. ఇందులో నేను మాత్రమే కాకుండా మృణాల్ పాత్ర కూడా కథకు అంతే కీలకం. ఇది ప్రేమ కథే అయినా, రెగ్యులర్ ప్రేమ కథ కాదు. ఇందులో భావోద్వేగాలకు ఎక్కువ స్కోప్ ఉంటుంది. అందుకే ఇద్దరి పాత్రలు కూడా బలంగా ఉండాలి. ఈ కథలో నేను ఒక్కడినే లీడ్ అనే భావన నాకు ఎప్పుడూ లేదు. కథ బలంగా ఉండాలంటే ఈగోని పక్కన పెట్టాలి" అన్నారు. అలాగే మృణాల్ గురించి కూడా శేష్ ఆసక్తికరంగా వ్యాఖ్యానించాడు. "మేమిద్దరం ఇండస్ట్రీకి ఔట్‌సైడర్స్. పైగా స్క్రిప్ట్ కోసం ఎంత కష్టమైనా చేయగలమనే ఆత్మవిశ్వాసం మమ్మల్ని కలిపింది. ఆమె పాత్రను రాసిన రైటర్‌గా కూడా నేను చెప్పగలగుతున్నాను, ఈ కథకు ఆమె కీలకం. మేమిద్దరం కలిసి పనిచేస్తున్నప్పుడు ఓ సహజమైన అనుబంధం కనిపిస్తుంది. అందుకే 'డెకాయిట్' ఇద్దరి హీరోల సినిమా అనిపిస్తోంది" అన్నారు. ఇటీవల సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, మేకింగ్ స్టిల్స్ చూసినవారు సినిమాలో శేష్ యాక్షన్, మృణాల్ ఎమోషనల్ స్ట్రాంగ్ గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. డెకాయిట్ గెటప్‌లో శేష్ స్టైల్, మృణాల్ గెటప్‌కి వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ చూసిన తరువాత వీరి కాంబినేషన్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమా కథ, టేకింగ్, పాత్రల ప్రాధాన్యం అన్నిటినీ దృష్టిలో పెట్టుకుంటే.. డెకాయిట్ సినిమా ఒక మల్టీ లెవల్డ్ ఎమోషనల్ యాక్షన్ లవ్ స్టోరీగా ఉండబోతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# పెళ్లి చేసుకోవాలని లేదు



కమల్ హాసన్ కూతురుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన శృతి హాసన్ తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. కెరీర్ సాఫీగా సాగుతున్న సమయంలోనే శృతి హాసన్ ప్రేమ వైపు అడుగులు వేసింది. లండన్‌కి చెందిన నటుడు మైఖేల్ కోర్సెల్‌లో చాలా కాలం ప్రేమలో ఉంది. కానీ ఇద్దరి మధ్య కొన్ని విషయాల్లో వివాదాలు తలెత్తడంతో విడి పోయారు. ఇండియాకు పలు సార్లు మైఖేల్ ను తీసుకు వచ్చిన శృతి హాసన్, అతడిని తన తండ్రి కమల్ హాసన్‌కి కూడా పరిచయం చేసింది. ఇద్దరూ కలిసి జీవితం పంచుకోవడం సాధ్యం కాదని భావించి విడి పోయారు. ప్రేమ విషయంలో శృతి హాసన్ చాలా బోల్డ్‌గా ఉంటుంది. తన ప్రేమ విషయాన్ని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా చెబుతూనే ఉంది. మైఖేల్ తో బ్రేకప్ తర్వాత శంతను హజారికాతో ప్రేమలో పడిన శృతి హాసన్ పెళ్లి వరకు వెళ్లాలి అనుకుంది. 2020లో మొదలైన వీరి ప్రేమ వ్యవహారం 2024 వరకు కొనసాగింది. కొన్ని కారణాల వల్ల ఇద్దరూ విడిపోయారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు సహజీవనం సాగించిన వీరిద్దరు పెళ్లి చేసుకోవాలని అనుకున్నా కూడా సాధ్యం కాలేదు. అందుకే ప్రేమ, పెళ్లి విషయంలో శృతి హాసన్ చాలా అసహనంగా ఉన్నట్లు తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు చూస్తే అర్థం అవుతుంది. ఇటీవల ఒక చిట్ చాట్‌లో శృతి హాసన్ మాట్లాడుతూ వివాహం చేసుకోవాలంటే ఇరువురిలోనూ నిబద్ధత, విధేయతలు ఉండాలి. కానీ ఒకరిలో మాత్రం అది ఉంటే కలిసి జీవితం ముందుకు సాగడం కష్టం అవుతుందని అంది. ప్రస్తుతం తాను ఒంటరి జీవితంలో ఉన్నాను, ఒంటరితనం నాకు కొత్తేం కాదు, నా జీవితంలో ఎక్కువ సంవత్సరాలు ఒంటరిగానే ఉన్నాను. జీవితంలో చాలా విషయాలను ఒంటరిగా ఉన్నప్పుడు మాత్రమే నేర్చుకున్నాను. కనుక ఒంటరితనం ను ఇబ్బందిగా ఫీల్ కాను అంది. అంతే కాకుండా ఒంటరిగా ఉండటం అనేది తప్పేం కాదని కూడా శృతి హాసన్ చెప్పుకొచ్చింది. పెళ్లి చేసుకోవాలని ప్రస్తుతానికి లేదని, పెళ్లి చేసుకుంటే తల్లిగా బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. సింగిల్ మదర్‌కి ఉండే కష్టాలు నాకు తెలుసు. అందుకే పెళ్లి చేసుకుని, ఏవో కారణాల వల్ల విడి పోయి సింగిల్ మదర్‌గా ఇబ్బందులు పడటం నా వల్ల కాదని శృతి హాసన్ చెప్పుకొచ్చింది.

# విశాఖలో అల్లు అర్జున్ మల్టీప్లెక్స్!

అల్లు అర్జున్ బ్రాండ్ అన్ని వైపులా విస్తరిస్తోంది. ఏసియన్ సినిమాస్ తో కలిసి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ (AAA ) హైదరాబాద్ సత్యం థియేటర్ స్థానంలో AAA మల్టీప్లెక్స్ ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మల్టీప్లెక్స్ ని అత్యంత వేగంగా నిర్మించి సినీప్రియులకు అంకితమిచ్చారు. ఎస్.ఆర్. నగర్, అమీర్ పేట్ నడిబొడ్డున స్టూడెంట్స్, స్థానికులకు ఇది హాట్ స్పాట్ గా వెలుగొందుతోంది. ఏఏఏ సినిమాస్ తొలి వెంచర్ ఇప్పటికే గ్రాండ్ సక్సెసైంది.

ఇంతలోనే పలు నగరాలకు ఏఏఏ సినిమాస్ ని విస్తరించాలని ఏషియన్ నారంగ్, అల్లు అర్జున్, అల్లు అరవింద్ బృందం ప్లాన్ చేస్తున్నట్టు కథనాలొచ్చాయి. ఇప్పుడు బీచ్ సొగసుల విశాఖ నగరంలో AAA మల్టీప్లెక్స్ నిర్మాణం మొదలైంది. ఇంతకుముందే అల్లు అరవింద్- ఏషియన్ నారంగ్ మల్టీప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించినట్టు కథనాలొస్తున్నాయి.ఇరు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత సుందరమైన బీచ్ సిటీగా విశాఖపట్నం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఇప్పుడు హైదరాబాద్ తలదన్నేలా జేజమ్మ లాంటి ప్రాజక్టులు ఇక్కడ శరవేగంగా నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్ లో ఉన్న అన్ని బ్రాండెడ్ స్టార్ హొటల్స్, మాల్స్, మల్టీప్లెక్సులకు సంబంధించిన శాఖలు ఇక్కడ వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రతిష్ఠాత్మక ఇనార్బిట్ మాల్ కూడా అత్యంత భారీగా విశాఖ నగరం నడిబొడ్డును నిర్మితమవుతోంది. ఈ మాల్ లోనే ఇప్పుడు AAA సినిమాస్ ని కూడా ప్రారంభించేందుకు నారంగ్- అల్లు బృందాలు తహతహలాడుతున్నాయి.

